మధురం మధురం అధరం మధురం!

ఆదివారం... అంటే హాయిగా వినిమిది గంటల వరకు నిదుర పోవాలని నా అభిప్రాయం. ఆరోజు స్వేచ్ఛగా హాయిగా ఉంటుంది. క్యాష్ బుక్కులు, బ్యాలెన్స్‌లు లేవు. అధరం మధురం అంటూ, అధరామృతం అందించే అర్ధాంగిని అలరించి, మళ్లీ ముసుగుతన్నాను కొత్త పెళ్లికూతురు కదా. నా స్వేచ్ఛను కాస్త ఖర్చు చేసినా ఫరవాలేదు అనుకున్నాను. మనకెలాగు లక్షాధికార్లమయ్యే యోగం లేదు. కలలయినా కందామని కళ్లు మూసుకున్నాను.

కర్మ. అందమైన కలలు రావు. కలలో కూడా కు టు ం బ ం, వారి కష్టాలేనా! విసుక్కొని గట్టిగా కళ్లు మూసుకున్నాను. ఈసారి ఏదో లోకంలోకి తేలిపోయాను... ఆ లోకంలో అందమైన అమ్మాయిలు ఆడుతున్నారు పాడుతున్నారు. ఛ... బొత్తిగా నీతి నియమాలు మరిచిపోయానేమిటి! పెళ్లయి ఆరు నెలలు కాలేదు అర్ధాంగి, బెటర్ హాఫ్ ఇంట్లో ఉండగా వర్స్ట్ కలలు కనటం ఛ... ఛ... అన్యాయం!

“అబ్బ లేవండి! టీ చల్లారిపోతుంది!” వచ్చి కల్పన లేపింది.

లేవక తప్పలేదు. రెండు మగ్గులలో టీ పట్టుకుని కూర్చుంది

వివాహం విద్యా నాశాయ! అన్నారు కాని నన్నడిగితే వివాహం స్వేచ్ఛ నాశాయ! అంటాను.

అదే గదిలో అదే మంచంపై ఆదివారం వస్తే అర్ధరాత్రి... కాదు... కాదు మిట్ట మధ్యాహ్నం వరకూ పడుకుని నిదురపోయే వాడిని. ప్రక్క వాటాలో ఉన్న ఇంటివారు, మా ఊరువారు చంద్రం అన్నయ్య, లలితోదిన ముద్దుగా నాకు నిదానేశ్వర్య చక్రవర్తి, నిదుర ప్రియా అంటూ బిరుదులిచ్చి పిలిచేవారు.

లేచి టీ తీసుకున్నాను. మౌనంగా అర్ధ మగ్గు టీ అవ్వచేసాను. కల్పన ముఖం చిన్నబోయింది.

మై గాడ్! నా డ్యూటీ మరచిపోయాను. మరువకండి సర్! మంచి భర్త కావాలంటే మంచి నటులు కండి.

“కల్పనా! అబ్బ, టీ అద్భుతం డియర్! మధురం... మధురం నీ టీయే మధురం” అన్నాను.

కల్పన ముఖం వికసించింది. బెట్టుగా ‘చాల్లెండి’ అన్నది.

“చాలదు డియర్! మరో కప్పు ముఖం కడిగి తాగాలి.”

“వీల్లేదు. మరో పది నిముషాల్లో బయలుదేరాలి” అంటూ తలుపు తోసుకుంటూ వచ్చాడు సుధీర్.

వాడు నా కొల్లీగ్. పెళ్లి కాకమునుపు మా ఇద్దరికి ప్రేయసీ ప్రియులని ముద్దు పేరుండేది.

కల్పన లేచింది. సుధీర్ ఆ కుర్చీలో కూర్చున్నాడు.

“చూడు కల్పనా! నా ప్రియుడిని నీ కప్పగించాను కదా! ఎంత త్యాగం చేసానో నీకేం తెలుసు! ప్చ్... ప్చ్...! బొత్తిగా చేసిన సహాయం మరచిపోయే రోజులు—” అన్నాడు సుధీర్.

“మీకు కావల్సింది టీయేకదా. నిముషంలో తెస్తాను” కల్పన నవ్వుతూ లోపలికి వెళ్లింది.

“ఏమిటా నిదుర! మనమీరోజు తొమ్మిది గంటలకు ప్రగతి స్కూల్లో కలుసుకుంటున్నామని మరచపోయావా!”

“అవునా...” అన్నాను అదిరిపడి. బ్యాంక్ ఎంప్లాయీస్ తరఫున కాంపిటీషన్ డ్రామా వేస్తున్నాము.

“గ్లామర్ కింగ్‌ను, అందాల నటుడిని నన్ను వదిలి ఆ చలపతిగారు నీకు హీరో ఛాన్స్ ఇచ్చారు. ఆ థ్రిల్లింగ్ అయినా లేదా” అన్నాడు ఉడుక్కుంటూ.

గబ గబ వెళ్లి స్నానం, బ్రష్ చేసుకుని వచ్చేసరికి కల్పన, సుధీర్ కబుర్లు చెప్పుకుంటున్నారు.

“పదరా! ఆ చలపతిగారు అగ్గి బరాటా అవుతారు” అన్నాను.

“మాలాంటి వారిమీద అవుతారు. నిన్ను నెత్తిన పెట్టుకుంటారు.”

“అబ్బా! ఆయన నెత్తి అంత విశాలంగా ఉందా!!’

త్వరగా బయటికి వచ్చాను చెప్పులేసుకుని. నా కోసం చూడకు అని కల్పనతో చెప్పి బయట పడ్డాను. మేము వెళ్లేసరికి చలపతి గారు గండు పిల్లిగా ముఖం పెట్టాడు.

“సారీ! చాలా రోజులయింది. అసలు నాటకం వుందని మరచిపోయాను” అన్నాను వినయంగా

“ఇంకా మాటలెందుకు!” అన్నాడు. ప్రక్కన క్యాంటీన్లో టిఫిన్ కానిచ్చి రిహార్సల్స్ చేసాం సాయంత్రం భయపడుతూ ఇల్లు చేరాను. లలిత ఒదిన, కల్పన సినిమా కెళ్లారు. ‘అమ్మయ్య’ అనుకున్నాను. మర్నాడు బ్యాంకు ఒదులుతూనే, పుస్తకాల షాపుకి వెళ్లి ఒక్క నిముషం నా భార్యామణి నోట్లో నానే రచయితల పేర్లు, రచయిత్రుల పేర్లు గుర్తుకు తెచ్చుకుని, ఓ వంద రూపాయల పుస్తకాలు కొన్నాను.

అవి తెచ్చి కల్పన కిచ్చాను.

“అబ్బ!... యెంత దయ... యెంత ఆప్యాయత! అద్దె పుస్తకం పట్టుకుంటే లాగి పారేసే మీరేనా!” అన్నది ఆశ్చర్యంగా.

“ఆహా! అక్షరాలా నేనే! కాని నా స్వార్థం కూడా ఉంది డియర్. ప్రతి సంవత్సరం మేము బ్యాంకు తరఫున నాటికలు, నాటకాలు వేస్తాం. ఎప్పుడూ బెస్ట్ యాక్టింగ్ ప్రైజ్ మనదేననుకో ఈ సారి వేస్తున్నాం. పది రోజులు రిహార్సల్స్. అందుకే ..”

“ఓహో! అదా సంగతి ఏమి నాటకం!”

“బంగారు నాటకం! ఏమిటా ప్రశ్న! ‘భారత నారీ’ అని, స్త్రీ వివిధ రూపాలులే కొత్త ప్రయోగం...”

మాదిరెడ్డి సులోచన



యన్.టి.ఆర్.
రాజకీయాల పరిశీలన
నటరత్న: మక్కళ్ తిలకం: రామాయణంలో పిడకల వేట
రచన: నాటి "ఆంధ్రప్రభ శాస్త్రి"
ఇందులో ఇంకా....
తెలుగువారి తెగులు: నటరత్న నాటకీయత: తిరపతిరభస
1/4 క్రౌన్ సైజు 40 పేజీలు
ధర 3/-లు
* విడికాపీకి అదనంగా రు. 3-50రిజిస్టర్డు పోస్టేజికింద పంపాలి. అంటే మొత్తం రు. 6-50 పంపనిదే కాపీ పంపజాలము.
* పది పుస్తకాల పైనుంచి 25% డిస్కౌంట్. రవాణా చార్జీలు ఆర్డరు పంపినవారే భరించాలి.
* 50 కాపీల పైబడిన ఆర్డర్లకు లారీ సర్వీసులలో రవాణా చార్జీలు మేమే భరించి పంపగలము.
* సొమ్ము ముందుగా అందనిదే ఏ ఆర్డరు అంగీకరించబడదు.
For details please contact
Cards Crafts Classics
8 State Bank Street
P.B. No. 2421 Madras 2
Phone: 85029 & 83792

మధురం మధురం...

"మరి స్త్రీ పాత్ర యెవరు వేస్తారు!"

"మా బ్యాంక్ ఎంప్లాయ్ సుమతి వేస్తుంది" అన్నాను.

ఆ తరువాత కాలం ఎలా గడిచిందో తెలియదు. నాటకం రోజున లలిత వదిన, చంద్రం, కల్పన వచ్చారు. సుధీర్‌ది చిన్న వేషం కాబట్టి వారిని కూర్చోబెట్టి వచ్చాడు.

నాటకం ముగిసింది. ఇంకా రెండు నాటకాలున్నాయని రిజల్ట్స్ చెప్పలేదు. బయిటికి వచ్చాక అందరూ నేను బాగా చేసావని, నాకే బెస్ట్ యాక్టింగ్ ప్రైజని, ప్రొడక్షన్‌కి రావాలని పట్టు పట్టారు.

"ఏదో చేసాం. ఆ తృప్తి ఉంటే చాలు. ప్రైజులు మనకే రావాలనుకోవటం అత్యాశ" అన్నాను.

"పెద్ద పోజు..." సుధీర్ ఉడుక్కున్నాడు.

"కల్పన, లలితొదినా ఏరా!"

"చంద్రగారు తీసుకు వెళ్లారు" అన్నాడు సుధీర్.

బస్సు పట్టుకుని వచ్చేసరికి పదకొండున్నర అయింది తలుపుమీద నా చేయి పడకముందే తలుపులు తీసి, వెళ్లి పడుకుంది కల్పన. నేనే చెప్పాను. నాకు పది గంటలు అయితే భోజనం చేసి పడుకొమ్మని. అందుకే అనుకుని, నేను వెళ్ళి, చిరాకుగా ఉందని స్నానంచేసి, అన్నం పెట్టుకు తిన్నాను. అలసి వున్నానేమో నిదుర పట్టేసింది. మర్నాడు బయట పెద్ద శబ్దం అయితే లేచాను. బల్లమీది గడియారం నవ్వుతూ నన్ను వెక్కిరించింది. టైమ్ తొమ్మిదింబావు. "బాప్‌రే..." అనుకుని బాత్‌రూమ్‌లో దూరాను. కల్పనమీద గొంతు వరకు కోపం వచ్చింది. వెంటనే వెల్లువలా అభిమానం కల్గింది. పిచ్చిపిల్ల అలసిపోయా ననుకుందేమో!

బయటికి వచ్చి, బట్టలు వేసుకున్నాను. కల్పన కనిపించలేదు. క్యాంటీన్లో ఏదో ఒకటి తినవచ్చుననుకుని పరుగులు తీశాను.

మా కోలీగ్స్ అంతా నా నటనను మెచ్చుకుంటూ, టీ ఇప్పించారు. టీ త్రాగాను. పని చేసుకుని,సాయంత్రం ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ ఉంటే అటుడటే వెళ్లాం.

మాకే బెస్ట్ ప్రొడక్షన్, నాకు బెస్ట్ యాక్టింగ్, సుమతికి ప్రైజులు వచ్చాయి. అందరి అభినందనలు అందుకుని పదిగంటలకు ఇల్లు చేరాను.

అశోకవనంలో సీతలా... కాదు... కాదు కారడవిలో సావిత్రిలాగా... ఊహుఁ అసహాయంగా చూచే ద్రౌపదిలా... అబ్బ అవేవీ కావు... అచ్చు ఆడదానికి నిర్వచనంలా కూర్చుంది కల్పన.

నాకిచ్చిన షీల్డు ఆమె చేతిలో పెట్టాను.

"కల్పనా !..."

"ఊఁ..." ఎంతో భారంగా తలమీద నూరు టన్నుల బరువు మోస్తున్నట్టు ముఖం పెట్టింది.

"ఏమిటలా ఉన్నావ్!"

"ఉన్నట్టే ఉన్నాను! ఎలా వున్నాను" ఎదురు ప్రశ్న వేసింది.

"ఏమయింది?" అన్నాను భుజం పట్టి కుదుపుతూ.

"ఏం కావాలనుకున్నారు!"

"ఏమిటా ఎదురు ప్రశ్నలు! తిన్నగా జవాబులు చెప్పవూ!" ఈసారి చర్రున కోపం వచ్చింది నాకు.

"జవాబులు, జాణతనం వస్తే మిమ్మల్ని నా కొంగు కట్టుకుని తిరిగేదాన్ని..." అని బావురు మంది. ఆడవారికి ఉన్న ఆఖరు అస్త్రం, తిరుగులేని అస్త్రం ! నాకు కంపరం కలిగింది.

"వ్యవహారములందు, వైవాహిక ములందు..." అన్నారు. అందుకే కోపాన్ని అమృతంలా గుటక వేసాను. మంచి నటుడిని కదా, అని కల్పన పమిట నా చేయికి ముడి వేసుకున్నాను.

"చాలా !" అన్నాను.

"చాల్లెండి. నా బతుకింతే..."మరోసారి చీదేసింది.

"అసలు విషయం ఏమిటే కల్పనా ! నాకు ఈ ఏడ్పులకు అంగలార్పులకు అర్థం తెలియదు." అన్నాను.

"ఇలా...భర్త ... అబ్బ..." అర్థంలేని విట్టూర్పులు వదిలింది. నేను బట్టలు మార్చుకుని వచ్చి, అన్నం ముందు కూర్చు న్నాను.

"మీకు ఆ సుమతికి పరిచయం యెప్పటి నుండి ?"

ఒక్కసారి తలెత్తాను. అర్థం అయి పోయిందాపాయింటు.

"నేను, ఆమె ఒకేసారి ఉద్యోగంలో చేరాం. నాల్గు సంవత్సరాలు అయింది."

"మీరిద్దరూ ఒకరిని ఒకరు అంతగా ఇష్టపడితే నన్నెందుకు చేసుకున్నారు ?..." మరోసారి రాగం తీసింది...ఒట్టి రాగం కాదు చక్రవాకం.

"ఛ...ఛ... నీ కసలు బుద్ధి ఉందా! ఆమె నా తోటి ఉద్యోగి, వివాహితురాలు. ఏదో కళ అనే గుల ఉంది కాబట్టి నటిస్తుంది" అన్నాను కోపంగా అన్నం మీద నుండి లేచి.

"లేదండీ...కూర్చోండి." బలవంతంగా కూర్చోబెట్టింది.

"మళ్లీ అన్నం తింటుండగా నీ ఆవేదనలు, అభాండాలు ప్రక్కన బెట్టు." అన్నాను. ఏమనుకుందో మాట్లాడలేదు. భోజనాలు అయ్యాక అడిగింది–

"ఆవిడకు మీకు ఏ సంబంధం లేనిదే అంత క్లోజ్‌గా యెలా మూవ్ అయ్యారండీ" అన్నది అమాయకంగా.

ఈ సారి నవ్వు వచ్చింది.

"కల్పనా! మేము అంత క్లోజ్‌గా యాక్షన్ చేస్తున్నప్పుడు, మే మిద్దరమే ఉండము. మా చుట్టూ సహాయనటీ, నటు లుంటారు. డైరెక్టరుంటాడు. అక్కడ ప్రేమికులుగా భ్రమ కల్గిస్తామేతప్ప క్లోజ్‌గా ఉండము అక్కడ ప్రత్యర్థులం. ఒకరిపై, ఒకరం పోటీపడి నటిస్తాము" అన్నాను.

అర్థం అయిందో లేదో గాని, మౌనంగా విన్నది.

"అదికాదండీ లలితక్క నన్ను చాతకాని దానవు, భర్తను అదుపులో పెట్టలేవా? అంటుంది" అన్నది కళ్లు తుడుచుకుని.

"మనిషికి అదుపు పెట్టగలవేమో, మనసుకు పెట్టగలవా! ఆమె సిగరెట్లు త్రాగవద్దు, చీట్లపేక ఆడవద్దు అంటుంది. ఆయన ఆ రెండూ దొంగతనంగా చేస్తాడు" అన్నాను.

"అది కాదండీ! నన్ను ఇంకొకరి కౌగిలిలో చూస్తే మీరూరుకుంటారా? నా కొక్క ప్రామీస్ చెయ్యండి. ఇక ముందు ఆడవాళ్లతో నటించవద్దు. నటించినా భార్యాభర్తలుగా వద్దు" అన్నది.

ఒక్క క్షణం ఆలోచించి సరే అన్నాను. చిన్న పిల్ల. ఇంకా ముందు ముందు తెలుసుకుంటుంది అనుకున్నాను. ప్రామిస్ చేసాను. మళ్లీ ఆ నాటకం వేసేనాటికి పరిస్థితులు అర్థం చేసుకుంటుంది అనుకున్నాను.

కోల్డ్‌వార్ ముగిసింది. వార్మ్ వెల్‌కమ్ అందుకున్నాను. ఆ విషయం మరిచిన నెల రోజులకు మా బావమరిదికి, అమ్మాయిని చూడాలి రమ్మని రాసారు మా మామగారు.

"చేసుకునేది మీ అన్న, నేను రావటం దేనికి?" అన్నాను.

"ఇద్దరం వెళ్లకపోతే అన్నయ్య బాధ పడతాడు. నేను వెళ్లి వస్తాను" అన్నది కల్పన.

"అలాగే వెళ్లు" అన్నాను. 'ఏమి ఆడ వాళ్లో ఏమో, ఎప్పుడూ పుట్టింటిమీదే ధ్యాస' అనుకుని మళ్లీ నవ్వుకున్నాను. పురుష ప్రపంచం చాలా విశాలమయింది. క్లబ్బులు, కబుర్లు, సినిమాలు, షికార్లు, నాటకాలు, అంటూ నానా రకాలుగా కాలక్షేపం చేస్తారు. స్త్రీలకు అవకాశం తక్కువ. అందుకే పుట్టింటి మీదకు ధ్యాస మళ్లుతుంది. కల్పన వెళ్లాక మధ్యాహ్నము కాంటీన్‌లో పగలు భోజనం చేసినా, సాయంత్రం లలిత ఒదిన వదిలిపెట్టేది కాదు.

ఆ రోజు ఇంకా నిదుర లేవ లేదు. హడావుడిగా సుధీర్ వచ్చాడు. "ఒరేయ్!... నన్ను కాపాడాలి... నా పరువు కాపాడాలి" అన్నాడు.

"అభయం పత్సా! ఏం కావలయును!" అన్నాను.

"ఒరేయ్ నా పాలిటి దేవుడా! మా కాలనీలో ఎల్లుండి ఫంక్షన్ ఉందిరా. నాటికలు ప్రదర్శించే బాధ్యత నాదన్నారు. అది మరచి పోయాను. ఇప్పుడు వారు నాటకం అడ మంటున్నారు..."

"మిగతా మన స్టాఫ్ రడీగా ఉంటే నేను తయార్ వత్సా" అన్నాను.

"ధన్యవాదంబులు గురువుగారూ..." అంటూ పరుగెత్తాడు. అప్పుడు కల్పనకిచ్చిన మాటగాని, ఇంకోటి గుర్తులేదు. సుధీర్ వాడి అభ్యర్థన గుర్తుంది. నా పెళ్లికిముందు మమ్మల్ని ప్రేయసీ, ప్రియులని ముద్దుగా పిలిచేవారు, అని చెప్పానా!

కాలనీలో నాటకం జోరుగా సాగుతోంది! అప్రయత్నంగా నా కళ్లు ముందు వరుసలో కూర్చున్న వ్యక్తులపై పడ్డాయి. కల్పన, ఆమె అన్న రమేష్, చంద్రం అన్నయ్య, లలిత ఒదిన ఉన్నారు.

నా కాళ్లలో సన్నగా ఒణుకు ప్రారంభం అయింది. నాటకంలో పోలీసు స్టేషన్ తగల బెడుతూ పట్టుబడే దృశ్యం. అది పూర్తిచేసి లోపలికి రాగానే చలపతి తలపై ఒక్కటి మొట్టాడు.

"అద్భుతంగా చేసావ్ హర్షా! నిన్ను హర్షించలేను" అంటూ. అసలు విషయం చెబితే వాళ్లు నవ్వుతారు. నేను గంభీరంగా మారిపోయాను. దానికి తగినట్టే వేదికమీద నా నటన గంభీరంగా ఉంటుంది. నాటకం పూర్తి అయింది.

"ఒరేయ్ నాయనా! ప్రక్క నటీనటులను మింగేయటం నీకే చాతనయింది" అన్నాడు సుధీర్.

"అవునండీ! రొమాంటిక్ హీరోగా బాగా చేసారు లాస్ట్ టైమ్. ఈ రోజు



సీరియస్ సీన్లలో చాలా బాగా చేసారు" సుమతి అభినందించింది. నేను సత్యహరిశ్చంద్రుడిని కాకపోయినా, మొదటి సారే భార్య కిచ్చిన మాట నిలుపుకోలేని అధమాధముడిని...ఛ... నన్ను నేను తిట్టుకోవటానికి అంత భాష కావాలా!

బయటికి వచ్చేసరికి బావమరిది రమేష్ నిలబడ్డాడు. వాడిలో బావ అయినా వయసులో చిన్నవాడు కాబట్టి బావమరిదిగానే ట్రీట్ చేస్తాను.

"హల్లో రమేష్!"

"హలో బావా! సింప్లీ సూపర్బ్. మీరింత మంచి యాక్టరని తెలియదు. సినిమాలో ప్రయత్నించు..."

"నువ్వే ఓ సినిమా తీసి, నాకు వేషం ఇవ్వు. అవును అమ్మాయి నచ్చిందా?"

"నచ్చటం ఏమిటి, ముహూర్తం కూడా పెట్టుకున్నాము. డిసెంబరు నాల్గో తారీఖున పెళ్ళి."

"గుడ్! కంగ్రాచ్యులేషన్స్" అతని చెయ్యి నొక్కి వదిలిపెట్టాను.

"థాంక్స్! ఉండవే తల్లీ! బావగార్ని నేను ఆహ్వానించి వస్తానంటే వినలేదు కల్పన. ఈ ఆడవారిని నమ్మిందెవరట..."

"చాల్లే...కల్పనేది?"

"మీ ఇంటి వాళ్ళతో వెళ్ళిపోయింది." అన్నాడు.

అంటే అర్ధాంగి గారు కోప గృహంలో దూరిందన్నమాట. ఆర్ట్ ఆఫ్ టాకింగ్, వాకింగ్ అంటూ వ్యాసాలు రాసారు గాని, భార్యను యెలా ప్రసన్నము చేసుకోవాలో ఒక్క హాండ్ బుక్ అయినా మగాడి కోసం రాయలేదు.

వెళ్తూ, వెళ్తూ చీర కొంటే...సమయం పదిగంటలు దాటింది.

మధురం మధురం...

అలనాటి కృష్ణుడిలా కాళ్ళు పట్టుకుంటే ...ఛీ...అష్టభార్యలున్నారు కాబట్టి, తప్పు అని పట్టుకున్నాడు, నాకేం ఖర్మ పట్టింది.

"ఒరేయ్ నాయనా! బావమరిది అంతటి బంధువు లేడుగాని, కాస్త మేం పిలిస్తే పలుకు..." అన్నాడు సుధీర్

"ఆ...వెళ్దామా" అన్నాను.

"ట్రిపుల్ సవారికి అభ్యంతరం లేదా!"

"నో అభ్యంతరం! బస్సుకు నిరీక్షించే ఓపిక లేదు" అన్నాను.

ఇంటికి వచ్చేసరికి కల్పన రెండు మంచాలు విడదీసి, ఉరిమిచూస్తూ కూర్చుంది. మోడర్న్ కోపగృహాలు అర్థంచేసుకోలేని అమాయకుడిని కాను.

మంచాలు ఎడం అవుతాయి. కంచాలు చప్పడవుతాయి. భోజనంలో సారం తక్కువై భారం ఎక్కువ అవుతుంది మాటలు పోయి మౌనము వహిస్తారు. చిరునవ్వుకు బదులు రుసరుసలు ఎక్కువ అవుతాయి.

భోజనాలు అయినంతసేపు మేమిద్దరం ప్రత్యర్థుల్లా చూచుకుంటున్నాము. రమేష్ కబుర్లు చెబుతున్నాడు.

"కల్పనా! వరండాలో రమేష్‌కు పడక వెయ్యనా!" అన్నాను మెల్లగా అసలు అలక అన్న సంగతి అవాయిడ్ చేస్తూ.

"అక్కరలేదు. ఒక్క రోజు ఎడబాటుకు ఊరివారిని రానుకుని, పూసుకుని తిరిగే యావ మీకుందేమో, నాకేం లేదు. నేను వంటింట్లో పడుకుంటాను."

"వంటింట్లో చీమలు, చిట్టెలుకలు..." భుజంపై చేయి వేసాను.

"మీకంటే చీమలు, చిట్టెలుకలు నన్నేం బాధించవు..." అన్నది విసురుగా చేయి త్రోసి వేస్తూ.

నాకు చిర్రెత్తుకొచ్చింది. ఆడతాను, పాడతానని, చదువులో ఫస్టని ఇంట్లో వారికి నేనంటే ప్రత్యేకమైన అభిమానం. అందరూ ఆదరంగా, అభిమానంగా చూసేవారు. అలాగే కాలేజీలో కూడా నాతో స్నేహం చేయాలని ఉవ్విళ్ళూరినట్లుండేవారు. ఉద్యోగంలో చేరాక అంతే. అలాంటిది భార్య అర్ధాంగి అవమానం చేయటమా-

వివాహం విద్య నాశనాయ! అన్నాను. కాని నన్ను అడిగితే వివాహం స్వేచ్ఛా నాశనాయ అంటాను. 'ఛీ ఏం భార్యలు! ఇంత చులకనగా చూడటమా!' వచ్చి అలసట పేరుతో ముసుగుతన్నాను.

అన్నా, చెల్లెలు అర్ధరాత్రి వరకు కబుర్లు చెప్పుకున్నారు.

మర్నాడు నేను లేచి బ్యాంకుకు తయారవుతున్నాను రమేష్ వచ్చాడు.

'నేను వెళ్ళి వస్తాను బావా! ఇక కార్డు పోస్టులో పంపుతాను. వారం రోజులుముందు రావాలి పెళ్ళికి" ఆహ్వానించాడు.

"వారం రోజు లెందుకు! ఒక్కరోజు ముందు వస్తాను మీ చెల్లి వస్తుంది" అని బ్యాంకుకు వెళ్ళిపోయాను.

సాయంత్రం వచ్చేసరికి రాజ్యాలు కోల్పోయిన మహారాణిలా కూర్చుంది కల్పన. ప్రపంచంలోని దిగులంతా కల్పన ముఖంలో గూడు కట్టుకుంది. నా కోపం, అభిమానం ప్రక్కకు నెట్టి, ప్రేమగా పిలిచాను. లేచి టీ ఇచ్చింది.

"జవాబు ఇవ్వలేనంతగా ఏం ఆలోచిస్తున్నావ్?"

"అదే... అన్నయ్య పెళ్ళికి వెళ్ళి అక్కడే


గుంటూరులో
బొంబే డయింగ్
నేడే విచ్చేయండి
ప్రియతమ్
కొత్తపేట, గుంటూరు. ఫోన్:22358
న్యూన్యూటెక్స్
మెయిన్‌రోడ్, గుంటూరు. ఫోన్:22357
TARA-806.

ఉండి ఉద్యోగం చేసుకోవాలా, లేక జీవితంతో రాజీపడి కాపురం చేయాలా అని ."

బాప్‌రే . చాలా తీవంగా ఉంది నచ్చ చెప్పటం నాతరం కాదు అనిపించింది ఆ... ఊహలతో మూడు రోజులు గడిచాయి. అలా బల్లమీద పడేస్తే భోజనం చేయాలనిపించక ఆ రోజు వెళ్ళి పోయాను తను బాధపడనట్టు ముఖం కనిపించినా, బెట్టుగానే ఉన్నది. బ్యాంకుకు వెళ్తే నాకసలు ఏమీ గుర్తుండదు, ఆకలి గూడా మరచిపోయాను పన్నెండు గంటలకు చలపతిగారు పిలిచారు

"ఓ హీరోగారూ, ఫోన్... మీకు ఫోనండి" అన్నాడు

"హీరో పని జీరో అవుతుంది. నాకు ఫోన్ చేసేవారెవరుంటారు" అంటూ ఫోన్ ఎత్తాను

ఇంటి ఓనరు చంద్రమన్నయ్య.

"హర్షా! కంగారేం లేదు... మరదలు చీర కాల్చుకుంది.. కంగారులేదు అంతే" ఫోన్ పెట్టేసాను నాకు మతి పోయింది. విరక్తితో కాల్చుకోలేదు కదా ఈ పిల్ల! ఏమో, తెగింపుకు పెట్టింది పేరీ ఆడవారు.

"మా మిసెస్‌కు ఒంటో బావుండలేదట సర్, వెళ్ళిరానా?"

"ఒంట్లో బావుండలేదా, నిన్ను చూడాలనిపించిందా!" ఆయన నవ్వారు.

"వెళ్ళు... వెళ్ళిరా లక్కీ ఫెలోవి" అన్నారు

"మళ్లి రమ్మంటున్నారా?" ప్రక్కనే ఉన్న సుధీర్ అడిగాడు.

"నువ్వు ఒకడివి ఉండవయ్యా!" అని విసుక్కున్నారు. నేను కంగారుగా బయటికి వచ్చాను నన్ను ఇంటిదగ్గర దింపమంటే సుధీర్ దింపేవాడే కాని, ముఖం చెల్లలేదు నేను ఇంటికి వెళ్లేసరికి ఎలాంటి దృశ్యం ఎదురవుతుందో తెలియదు.

'నా భార్య ఆత్మహత్యకు ప్రయత్నించిందంటే ఎంత అవమానం! చెప్పొద్దూ! నాకయితే విరక్తి లాంటిది కల్గింది. ఆటో చేసుకుని నేను వచ్చాను మంచం మీద కూర్చుని కల్పన కాఫీ తాగుతోంది.

"అమ్మయ్య" అనుకున్నాను.

"వచ్చావా హర్షా! మీ ఆవిడ ఏడ్పు చూచి కంగారుపడి, కంగుతిని ఫోన్ చేసాను" అన్నాడు చంద్రం.

"అసలేమయింది?" కంగారును కప్పి పుచ్చుకుంటూ అడిగాను

"నేనే కాస్త టీ పెట్టమ్మా అన్నాను. తను బయటికి వెళ్ళటానికి తయారయినట్టుంది మీ వదిన ప్రొద్దుటే ఎక్కడో సత్యనారాయణ వ్రతం అని వెళ్ళింది. పాపం నీళ్ళు పడేసి వెనక్కు తిరిగింది. అంతే పమిట వెళ్ళి మంటలో పడింది" అన్నాడు.

అమ్మయ్య ఆత్మహత్యా ప్రయత్నం కాదు. అదే పెద్ద రిలీఫ్!

"టీకి నీళ్ళు పెట్టగానే నామీద కోపం వచ్చి ఉంటుంది. అందుకే ఆ విసురు!"

"చాల్లేరా అబ్బాయ్! మీ ఆవిడ వస్త్రాపరణం చేసాను చీర కాలిపోయిందనుకో. అయినా, అనుమానం తీరక, పరికిణా అంటుకుందేమోనని, ఎత్తుకు వచ్చి, మంచంలో అటు, యిటు దొర్లించాను. అమ్మో! ఈ నెరజాణ కాస్త ఏడ్పు లంకించుకుంది" అన్నాడాయన నవ్వుతూ.

"పొండి! భయం వెయ్యదేమిటి?" అన్నది కల్పన.

చంద్రంగారు మా ఊరతను. అందుకే చనువు, వరస.

"మీ ఆవిడకు కాఫీ కాచి ఇచ్చాన్రా అబ్బాయ్, నాకు భోజనం పెట్టాలి" అన్నాడు

కుటుంబ నియంత్రణ కొత్తపద్ధతి!

పశ్చిమ జర్మలోని కీల్ విశ్వవిద్యాలయంలోని డాక్టర్లు కుటుంబ నియంత్రణకు ఒక కొత్త పద్ధతిని రూపొందిస్తున్నారు. దీనిని 'ఇమ్యూన్ రెస్పాన్స్' అని అంటారు ఈపద్ధతిలో అండాలు, వీర్యకణాల మధ్య ప్రతిఘటన ఏర్పడుతుంది సంతానం లేని స్త్రీలలో అండాలు వీర్యకణాలను ప్రతిఘటిస్తున్నట్లు తేలింది ఇటువంటి ప్రతిఘటనను ఎర్పరిచే యాంటిజెన్ను పశ్చిమ జర్మనీ డాక్టర్లు తెలియచేశారు. దీనిని ఎలుకలపై ప్రయోగించిచూడగా వాటిలో సంతానోత్పత్తి తగ్గింది ఈ ప్రయోగాలపట్ల డాక్టర్లు ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

"నా వంట తినే ధైర్యం ఉంటే, మడి కట్టుకుంటాను" అన్నాను

"అదేమిట్రోయ్! మీ ఆవిడకు వంట రాదా!"

"వంట వచ్చు కాని ఆమె కోపగృహం ప్రవేశించింది" అన్నాను.

"ఆయన మాటలు నమ్మొద్దు రండి వడ్డిస్తాను" అన్నది

"అసలు చీరే కాలిందా..." ఇంకెక్కడయినా కాలిందా అని అడగలేక పోయాను. ఇంకా మా మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్నట్టే ఉంది ఆ వెక్కిళ్ళు, ఆ నిట్టూర్పులు, ఆ మూతి తిప్పడు, రుసరుసలు ఇంకా నన్ను వెంటాడి, చిరాకును కలిగిస్తున్నాయి.

నాకే గనుక దేవుడు ప్రత్యక్షమయి ఏం కోరుకుంటావో కోరుకో అంటే, 'దేవుడా! ప్రాణం పొయ్యేవరకు నవ్వుతూ ఉండాలని కోరుకుంటాను"

"కొంచెం పొట్ట దగ్గర సెగ తగిలిందండీ! సమయానికి బావగారు రాకపోతే..." అన్నది

"థాంక్స్..." అతనితో అన్నాను లేచి కల్పన పొట్ట దగ్గర చూచాను కాస్త ఎర్రబడింది దానిపై బర్నాల్ రాసింది.

కల్పన వడ్డించటానికి అవతలి గదిలోకి వెళ్ళింది.

"ఏమిట్రా అబ్బాయ్ ఏమిటి కథ! మీ వదిన ఓ మాటంది, 'ఈ సారి కల్పన పుట్టింటికి వెళ్తే ఇప్పుడప్పుడే రాదట...' అని..."ఆయన నా వంక చూచారు

"ఇదంతా మీ ఆవిడ నిర్వాహకం! నేను మొన్న నాటకంలో వేషం వేసి, ఎఫెక్ట్ కోసం సుమతితో చనువుగా, క్లోజ్ గా నటించాను..."

"ఓహో! అదా సంగతి..."

"రండి" కల్పన వచ్చింది, ఇద్దరం వెళ్ళాం. మా బలవంతం మీద తనూవడ్డించుకున్నది. ముగ్గురం భోజనం చేసాము

"ఒరేయ్ అబ్బాయ్! మీ ప్రయివేటు అఫేర్స్‌లో ఎందుకురా నేను విశ్రాంతి తీసుకుంటాను" చంద్రం వెళ్ళిపోయాడు.

"చంద్రం బావగారు భోజనం చేస్తారని తెలియదండీ అన్నం సరిపోలేదు కదూ!" అన్నది

"ఎంత తిన్నామన్నది కాదు ప్రశ్న ...

ఆంధ్రపత్రిక
దినపత్రిక చదవండి
• సాహిత్య సేవకు
•• సాహిత్య స్థాయికి
• తాజా వార్తలకు
•• కొత్త శీర్షికలకు
చదవండి!

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం
దురభ్యాసములకు లోనై,
దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ)
ఇస్నోఫీలియా ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును రండి
డా॥ దేవర
3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంతమాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పని సరి ఔతుంది సకాలంలో హెడెన్సాతో ఉపశమనాన్ని పొందండి ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసుచేస్తున్నారు! హెడెన్సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తాయి విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు
గమనించండి సకాలంలో హెడెన్సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

7396 TG

మధురం మధురం ...

ఎంత అభిమానంగా తిన్నాం అన్నది వస్తాను'' బయలుదేరాను.

''ఈ పూట పోకుంటేనేం ?'' అన్నది.

''పోకుండా ఇంట్లో కూర్చుని ఏం చేయాలి ? నీవు నవలా పఠనంలో లీనమవు తావు'' బయటికి వచ్చేసాను.

''ఏమ్మిట్రా ... ఏమయింది ?'' సుధీర్ ఎదురు వచ్చాడు.

''ఏంలేదు. చిన్న ప్రమాదం జరిగింది'' అని సుధీర్‌తో చెప్పాను

సాయంత్రం ఆఫీసు అయ్యాక, ప్రియదర్శిని ఆడిటోరియమ్‌లో బెంగాలి నాటకం ఉందంటే వెళ్లి ఎనిమిదింటికి ఇల్లు చేరాను

అభిసారికలా గుమ్మంలో నిలబడింది కల్పన.

''ఏమిటింతాలస్యం చేసారు ?''

''అన్నం బల్ల మీద పడేసి పడుకోక పోయావా !'' అన్నాను.

అంతే లోపలి గుమ్మంలోకి రానివ్వి, నన్ను అల్లుకుపోయింది. వెక్కి, వెక్కి ఏడ్చింది.

''ఏమయింది ... అసలు ఏం జరిగింది.'' ఆమెను దూరం జరిపాను. కళ్లు తుడుచు కుంది.

''ఏం లేదు...'' అన్నది. స్నానం చేసి, భోజనం చేసాను. సీన్‌షైర్‌కు చిహ్నంగా, మా ఆవిడ తలలో పూలు కనిపించాయి. ముఖంలో ఉత్సాహం కనిపించింది. పేపర్ తీసాను.

''ఏమండీ...''

''చెప్పండి...'' అన్నాను పేపరు పక్కన పడేసి.

''మధ్యాహ్నం నేను ఒంటరిగా ఉండగా చంద్రం బావ వచ్చారు. ప్రమాదం జరిగిందని చిరగ్గ్రట్రా...''

''ఆ సమయానికి సహాయపడ్డాడు. ఇప్పుడేమయింది!'' అన్నాను.

''అది కాదండీ. నువ్వు ఒంటరిగా ఉండగా వచ్చాను. నిన్ను ఎత్తుకు వెళ్లాను. వాడు అనుమానిస్తే అంటున్నాడు'' అన్నది దిగులుగా.

''నువేం ● ●కుంటున్నావు''

చల్లార్చే శక్తి

గుండె పగిలి
లావా—
చిమ్మినప్పుడు
చల్లార్చే శక్తి
నది—సాగర
జలాలకు లేదు
కళ్ల వెనుక
కన్పించకుండా
ఉండే—కన్నీళ్లకు తప్ప!

— అజ్మద్

''అవకాశం ఉంది కదా, నేను ఒంటరిగా ఉండగా వచ్చాడు...'' ఇంకా చెప్పబోయింది.

''చూడు కల్పనా! మనిషికి మనసుకు మధ్య ఉండాల్సింది కాపలా కాదు విశ్వాసం. నాపై నీకు విశ్వాసం లేకపోయినా, నీపై నాకు విశ్వాసం ఉంది నే నుదయం వెళ్తే సాయంత్రం వస్తాను ఇంట్లోనే చెడిపోవాలని ఏముంది? నువ్వు చెడిపోవాలనుకుంటే ఎక్కడయినా చెడిపోవచ్చు కదా'' అన్నాను మెల్లగా.

''నిజమేనండీ...'' అన్నది ఇంకా అభిజాత్యం. నేనే దగ్గరకు తీసుకోవాలన్న తపనకు నవ్వు వచ్చింది.

''నిజంగా మీ పట్ల సంకుచితంగా ప్రవర్తించాను...'' అన్నది కన్నీటితో. మళ్ళీ ఇలాంటి అనుమానం రాదని బాసలు, ప్రమాణాలు చేసింది పాపం అనిపించింది. నా బింకం సడిలించాను. నా ఒడిలో ఒరిగి పోయిన కల్పన ముఖం చేతులతో ఎత్తి ఆమె అధరాలు చుంబించాను. సంసారం సాఫీగా సాగితే థ్రిల్ ఉండదేమో! అప్పుడప్పుడు అలకలు, ప్రచ్ఛన్న యుద్ధాలు, కలయికలుండాలేమో ...

దూరాన ఒక గాయకుడిల్లుంది. ఆ ఇంటి నుండి 'అధరం మధురం...' అంటూ ఎస్. ఎన్ కంఠం తేనెలూరిస్తోంది. ఆ నిశీధి నిశబ్ద సమయాన మరింత శ్రావ్యంగా వినిపించి,

''మధురం మధురం అధరం మధురం...'' అన్నాను.

''పొండి...'' దిండులో తల దూర్చుకుని సిగ్గు పడిపోయింది అర్ధాంగలక్ష్మి.